శ్రీ మహాగణాధిపతయేనమః

శ్రీ

భక్తవత్సలశతకము.

ఇయ్యది

పతీ సూర్యనారాయణమూర్తి

విరచితము.



తొలుదికూర్పు 1000 ప్రతులు.

మహాకాళీ ముద్రణాలయమున ముద్రితము

విజయనగరం.

1927.

ఈగ్రంధము వలయువారు గ్రంధకర్త పేర, మాడుగులు, విశాఖపట్టణముజిల్లా అనివ్రాయవలెను

[దీనివెల రు 0-2-6

పీఠిక.



పాఠక మహాశయులారా!

ఈగ్రంథము నాచే రెండేండ్లక్రిందట రచింపఁబడిన దయ్యు నేఁటివఱకు సజ్జనుల సహాయమబ్బమి నచ్చొత్తింపఁబడలేదు.

నేఁటికి మా మిత్రులగు బ్రహ్మశ్రీ బంకుపల్లె నరసింగరావుగారి ప్రోత్సాహమునను సజ్జనసమాదరణచేతను ముద్రింపించఁగల్గితి. ఇయ్యది నాచేఁ బ్రప్రథమమున రచింపఁబడినదగుటచే నెన్నుడుదోషంబులుండవచ్చును. వానినన్నిఁటిని దయాసమన్వితులై నాకుఁ దెల్పినచో నీగ్రంథమునకుఁ బునర్ముద్రణాభాగ్యమబ్బెనేని సవరించుకొనెదను. ఈశతకమును సదార్ఢ్యు రాచరణలోనుంచి తదితరగ్రంథములు రచించుటకు నన్ను బ్రోత్సహింపఁ బ్రార్థించుచున్నాను.


ఇట్లు,

సుజనవిధేయుఁడు,

పతీ సూర్యనారాయణమూర్తి.

మాడుగులు,

20—11—1926.



భక్తవత్సల శతకము.

ఉ॥ శ్రీకమలోద్భవాదినుత! ♦ శీతమయూఖదినేంద్రనేత్ర! శో
భాకర! పాండుపుత్త్ర పరి ♦ పాలనశీల! దయావిశాల! ల
క్ష్మీకర! యాదిదేవ! పర ♦ మేశ! రమాప్రియ! గానలోల! వే
దాకర! మౌనివందిత! స ♦ దా నినుఁ గొల్చెద, భక్తవత్సలా!॥ 1

ఉ॥ నాదగువాక్కునన్నిడిచి ♦ నన్నుఁ గృతార్థునిజేసి యాక్రియన్
మోదముఁ గల్గఁజేసి యఘ ♦ ముల్ దొలఁగించుచు సుస్వరావళి
న్నాదగుజిహ్వ వెల్వడెడు ♦ నట్టులఁ జేసెదు వాగ్వధూమణీ
మోదమెలర్ప మ్రొక్కెదను ♦ ముందిదిగైకొను భక్తవత్సలా॥ 2

ఉ॥ నిర్జితవైరి! నీవినుతి ♦ నేనొనరించెడి పట్లనాకువి
స్ఫూర్జితబుద్ధినిచ్చికడు ♦ శోభయొనర్పఁగ విఘ్నసంతతిన్
దుర్జయశక్తిజూపి వెసఁ ♦ దోలుటకై పాలుపొందుభక్తితో
ధూర్జటినందనున్ గొలఁతుఁ ♦ దొల్దొలుతన్మదిభక్తవత్సలా॥ 3

ఉ॥ వ్యాసునిగొల్చి పండితన ♦ భారవి భారవినేనుతించి సం
తోసమునందు తిక్కనను ♦ దోరపువేడుక చేదలంచి యూ
భాసురకీర్తివంతుఁడగు ♦ బమ్మెరపోతన నెంచియింకనుం
గైసరబృందముందలఁచి ♦ కైకొని మ్రొక్కెదభక్తవత్సలా॥ 4

చ॥ దినకరచంద్రనేత్ర! జగ ♦ దీశ! కృపాకర! యాదవాన్వయా
సనకసనందనాదిముని ♦ సన్నుత! నందయశోదనందనా!
మనమున నూహఁజేసియొక ♦ మానిత పద్యశతంబు జెప్పెద
న్ననుఁగొని దీనిఁ గైకొనుము ♦ కౌరవశిక్షక! భక్తవత్సలా॥ 5

ఉ॥ కరమున రక్తి నిగ్గలముఁ ♦ గాలుని దుర్భర శిక్షఁ బాపిన
స్మరమకలేకఁ బోవఁగల ♦ నాధుఁడవీవని నమ్మియుంటినే
పరమును వేడఁబోను నవ ♦ పద్మదళాక్ష! హరీ! రమావరా!
సురవిరలీల సన్మునుల ♦ సుందరరూపక! భక్తవత్సలా॥ 6

ఉ॥ భాసురరూప! యోగిజన ♦ పాలక! యోగజరాజరక్షణా
దాసులలోన దాసునిగఁ ♦ దప్పక నన్నని బ్రోవుమయ్య? సం
తోసముఁ గూర్పుమయ్య కృప ♦ తోఁ బెను సౌఖ్యము సంగుమయ్య నా
దోసములెన్నియున్న నవి ♦ దూరము సేయుము భక్తవత్సలా॥7

ఉ॥ నీ సహముతోడ నిన్నలఁతు ♦ నీరజబాంధవు సాక్షిగాఁగ నో
దామరనాభ! యోవరద! ♦ దానవమర్దన! శిష్టపాలనా
నీ సమఁ గూర్తువయ్య నినుఁ ♦ జిత్తము నుంచెదు భక్తపాలక॥
కామిత మెల్లఁ జేయు నినుఁ ♦ గైకొని పాడెద భక్తవత్సలా॥ 8

చ॥ కరుణ దలిర్పఁగాఁ గొలిచి ♦ కానన సీమ దనేంద్రనందనున్
వరముల నొసంగి బ్రోచితివి ♦ వాలిసుతుం గరుణాలవాల! యా
కరువలి పుత్రు జాతనకుఁ ♦ గామిత మెల్లను దీర్చితీవు నా
పరమును దెల్పినాఁ గడు ♦ నంతవ మిఁగదె భక్తవత్సలా॥ 9

చ॥ హరులను గొల్చి దెచ్చి నిను ♦ వేడుక భక్తులు పూజఁ జేతురో
హరహర! నాదు పద్మముల ♦ నవ్వల నొప్పెడి పుష్పగుచ్ఛముల్
తరుచుగ నీదు పాదములఁ ♦ దప్పక పూజలు జేతు నయ్య నం
దరుణముఁ జూచి బ్రోవుము వి ♦ దారిత శాత్రవ! భక్తవత్సలా॥10

ఉ॥ ఎందులవాఁడవీవు? కుల ♦ మెయ్యది? మిక్కిలి బీతి దేనికై?
మందిరమేది? నల్గొలఁచు ♦ మా పురిపెట్టుల బ్రోతు? వారికే
మందఁగఁ జేయుచుందు? వభి ♦ మానము తోడ నుఁ గొల్చువారలే
నండముగాఁగ నుండెదవొ? ♦ చయ్యనఁ దెల్పవె భక్తవత్సలా॥11

చ॥ కమలని వాసియౌ జనుల ♦ కష్టములం దొలఁగించు పట్టునా
విమల సరోజ నేత్రిసను ♦ వేడుకగా వరించియుండె నీ
సముఁడగు వాఁడు లేఁడు భువి ♦ సర్వమయుండవు శ్రీవరా నా
పాపములను డంచి నన్నుఁ ♦ బరిపాలన సేయవె భక్తవత్సలా॥ 12

చ॥ సుజనవశీకరా, యనుచు ♦ శోభగఁబల్కునివాక్కు దేల ని
స్వజనులు సేయులేనికర్మ ♦ పద్మములేల సురేంద్రవందితా
నిజముగనీకథల్వినని ♦ నీచప్రకర్ణములేలయ్యయో
త్రిజగమయా! కృపాకర! హ ♦ రీ! పరమేశ్వర! భక్తవత్సలా॥ 13

ఉ॥ పక్షికులాగ్రవాహా! పశు ♦ పాలక! చక్రధరా! పరాత్పరా!
రాక్షసవంశనాశనక ♦ రా! సురనాయకసోదరా! హరీ
యీక్షితిలోన నిన్నుస్తుతి ♦ యింపనిజన్మమదేల మాధవా!
యీక్షణమాదినిన్నుతి ♦ యింపుగఁజేసెద భక్తవత్సలా! 14

ఉ॥ "హేయమటంచు నెంతురిల ♦ నీవిషయాది సమస్తభోగముల్
కాయముశాశ్వతంబని" య ♦ కల్మషయోగులు పల్కుచుందురో
మాయనిధీ! సనుఁగనఁగ ♦ మానవులెంతటివారలయ్యనా
కాయమునన్యమౌవిధము ♦ గానొనరింపుము భక్తవత్సలా॥ 15

ఉ॥ నంపున్నిముద్దుపట్టిప, య ♦ నాథులఁబ్రోచెడి ప్రోడవీవు, సం
క్రందన సోదరుండవు! రాసుతుగర్వమడంచినాఁడ, వా
దుందుభినామ రాక్షస ♦ ద్వంచిన వాలినడంచినావు, గో
బృందము గాచినాఁడ ♦ ప్రీతిభజించెద భక్తవత్సలా॥ 16

ఉ॥ మన్మథరూప! మా[illegible] ♦ మానక నీపదయుగ్మమేను నే
జన్మములెత్తినన్నివుడు ♦ జాలనటంచును బల్కుచుంటినా
జన్మముతోడ నిన్గొలుతుఁ ♦ జయ్యవనన్దయ నేలుమయ్యనిక్
మన్మనమందు నిల్పెదను ♦ మత్ప్రభుతోడుత భక్తవత్సలా॥ 17

చ॥ కనలుచునున్న యగ్నితును ♦ కన్ రహిమీరఁగఁబట్టవచ్చు వే
దనలనుగుండవచ్చుఁ బులి ♦ దాడల కోఱలఁదీయవచ్చుఁగా
ననమున నున్న సర్పముల ♦ నంకముఁ జేర్చుకొ సంగవచ్చు ని
న్ననవరతంబుఁ గొల్చుటక ♦ నంగనసాధ్యము భక్తవత్సలా॥ 18

చ॥ మనుజులనృష్టిఁజేయుచును ♦ మానక వారలఁగిట్టజేతువే
ధనమునొసంగినీవు నిలఁ ♦ దప్పకదానిని తూలఁజేతువే
దనలను గుండఁజేసి పిర ♦ తెంబగు సౌఖ్యమునిచ్చు సమో
కనకసుచేలయంచునినుఁ ♦ గైకొనివాడెన భక్తవత్సలా॥ 19

ఉ॥ భక్తులఁ బ్రోవఁ గంకణము ♦ బద్ధకరంబునఁ గట్టితీవు యా
శక్తివిభుండు విన్నరత ♦ శాత్రవవైరి యటంచు గాథతన్
శక్తిగొలందిఁ దావినుతి ♦ సల్పఁగ మోహము మెసంగి నావున
న్నుక్తిని బొందు రీతిగను ♦ మంచుగఁ జేయుము భక్తవత్సలా॥ 20

చ॥ జపతపముల్ నిరంతరము ♦ సల్పెడి యాగృహవాసిఁ గాంచినీ
వపరిమితానురాగమునఁ ♦ బల్మరుఁ గోర్కెలొసంగి వారిని
ష్ప్రపఁ దరిఁ జేర్తువట్టులనె ♦ తీరిసి ప్రేమను నన్నుఁ జూడుమో
తపసులపాలిదేవ! వల ♦ దా? ననుఁ బ్రోవఁగ భక్తవత్సలా॥ 21

ఉ॥ సారసలోచనా! మునుపు ♦ వందిముల న్నొకరాతు సేందుఁ డా
ధారమయుండవీవని మ ♦ దాంధతచేఁ దెలియంగలేక యా
సీరధగర్భువేదముల ♦ నెమ్మదిగాఁ గొని తెచ్చిడాగ వే
భీకరుడంచితీవుగను ♦ భీకరమూర్తివి భక్తవత్సలా॥ 22

చ॥ ఘనమతి దేవదానవులు ♦ కవ్వపుఁ గొండను సాగరంబులో
ననిచియ ధేచ్ఛగా పణిచు ♦ లొత్తముఁ గవ్వపుదారముఁ జేసినా
రనుదినము న్మథింపపడి ♦ నాగిరిభారము గాఁగ నీవు వేఁ
జనిక మఠాకృతిన్మలన ♦ జయ్యన మోచితి భక్తవత్సలా॥ 23

ఉ॥ వరవర! నారదాదినుత! ♦ నాఁ విరోధి సువర్ణనేత్రుఁడి
ద్ధరఁ బలుగాకియాను నతి ♦ దారుణభంగిని చుట్టబెట్టివే
గిరమునఁ గ్రిందిలోకమున ♦ కేగ వరాహపురూపుఁ దాల్చినీ
పరమరలేక వాని జముఁ ♦ బాలికిఁ బంపితి భక్తవత్సలా॥ 24

చ॥ తనయుఁడొనర్చు భక్తివర ♦ తంత్రిత శాత్మమరోసి క్రూరుఁడై
తనలుచుఁ బుత్రుఁ జూచినిముఁ ♦ గంబమునందవలీలఁ జూపుమం
చనెడి హిరణ్యకశ్యపుని ♦ జంపితివీవు నృసింహమూర్తివై
నినుమదినెంచి మ్రొక్కెదను ♦ నిర్మలమానస భక్తవత్సలా॥ 25

ఉ॥ వంచనఁ జేయ నెంచి కడు ♦ వామనరూపముఁ దాల్చి యాబలి
న్గాంచి పదత్రయంబు సుర ♦ నాథధరాతలదానమిచ్చినీ
వంచితకీర్తిఁ బొందుమని ♦ వానినుతించి బిరాన నీవు నా
కొంచెపుదానమందుకొని ♦ కోర్కెలొసంగవె భక్తవత్సలా॥ 26

చ॥ పరువముఁగూడియున్నతఱిఁ ♦ బంతమెలర్పఁగఁ బౌరుషంబుతో
నిరువదియొక్కమాఱు యుద్ధముల ♦ నేర్పడఁ బల్వ ధరాధినాథులం
దరలఁగఁజేసి యూరుధిర ♦ ధారలచేఁ బితృలోకదర్పణల్
సురుచిరలీలసల్పినయ ♦ శోనిధి! భార్గవ! భక్తవత్సలా॥ 27

చ॥ ఇనకులమందుఁబుట్టియును ♦ నీశ్వరుయాగముఁగావఁదొడ్తునా
దనుజకులాంగనందునిమి ♦ తాపసిభార్యయహల్యశాపము
న్వినయము మీరఁద్రుంచివన ♦ వీధికిఁనేగియు వార్ధిగట్టి రా
వణునిశిరంబుఁద్రుంచితివి ♦ భాస్కరవందిత! భక్తవత్సలా॥ 28

చ॥ ద్వివిదునిగూల్చి రుక్మియను ♦ వీరునిద్రుంచియు కంబుఁగాంచి యా
పవనసుతాంకు నర్జునుని ♦ వైరిసుయోధను పట్టణంబున
న్ధృవయగు కోపదీక్షనదిఁ ♦ గూల్పఁగనోచిన రామమూర్తిని
న్నకరశభక్తిఁగొల్చెద ♦ సంగదె నామొరభక్తవత్సలా॥ 29

చ॥ కలిమను దలిర్పఁగాఁ ద్రిపుర ♦ కాంతలనిష్టలమాన్పి పార్వతీ
రమణునకున్ రయంబున శ ♦ రాయుధనామసపాళినిచ్చియుం
బ్రిమడమెఱర్ప సజ్జనుల ♦ రక్షణఁజేసి బౌద్ధమూర్తినై
న్నమయు మెఱిఁగి బ్రోవుమిదె ♦ వంస్తుతి జేసెదభక్తవత్సలా॥ 30

ఉ॥ శుద్ధవహించినట్టి న్నిల్కులఁ ♦ బాహ్యభవశక్తిసహింపఁ గూర్చులన్
యుద్ధమునందునేర్పరుల ♦ నూర్జితశక్తిమదేభదేహులం
గృద్ధులరాక్షసాధములఁ ♦ గూల్చెదవీవలఁ గల్కిమూర్తివై
శుద్ధమెలర్పఁగాఁగొలతు ♦ రాక్షసభీకర! భక్తవత్సలా॥ 31

ఉ॥ వేయికరంబులున్నను గు ♦ బేరునిసాటిగఁ గీర్తిఁగల్గినం
జాయమగండుగన్నడలియుఁ ♦ జాలకనిదగు నేత్రమయ్యెవా
హ్యాయనమొందనీదుపద ♦ పంకజములే నెరనమ్మినాఁడన
న్నోయివిధంబులన్నిటి ♦ వేడుకఁబ్రోవుముభక్తవత్సలా॥ 32

ఉ॥ కేశవనామ! కంసకరి ♦ కేసరి! నీరజపత్రలోచనా
యీశ! భవద్విలాసముల ♦ నీశ్వరుఁడైన నుతింపనేరఁడీ
వాశిశుపాలు దుశ్చరితు ♦ వాక్కృతపాపము చూచిసీననః
క్లేశముఁదీర్చుకొంటివవ ♦ లీలగుణాకర! భక్తవత్సలా॥ 33

ఉ॥ వేఁతలమేలువాఁడవిల ♦ రేయుఁబరించెదవారిదుఁతుని
న్నతలభక్తిఁగొల్చెడియ ♦ సాధు[illegible]దీర్చు[illegible]
పూతనఘాతకా! పురుష ♦ పుంగవ! కాంచన[illegible]చేల! [illegible]
నీతిమెలర్పఁగొల్చెదను ♦ నేర్పు[illegible] భక్తవత్సలా॥ 34

ఉ॥ శాంతముతోడనిద్దలఁచు ♦ శత్రు[illegible]
పాంతక! సాధురక్షక! కృ ♦ [illegible]
కాంతలనేలినావు మును ♦ గంజదళాక్ష [illegible]
సంతతమున్నినుందలఁతుఁ ♦ జయ్యన[illegible] భక్తవత్సలా॥ 35

చ॥ అనుదినమున్నినున్మదిని ♦ [illegible]హా పరమేశ! [illegible]
యనుచు[illegible]దపోవన[illegible] ♦ [illegible]
గనికరమొప్ప [illegible] ♦ [illegible]
జననముధన్యమౌను[illegible] ♦ [illegible] భక్తవత్సలా॥ 36

ఉ॥ భూమలందాల్చనేమిరహి ♦ భోగ[illegible]నేమిసం
తోషముఁబొందనేమి గయ ♦ [illegible]యముల[illegible]నేమియుం
గ్లేషమునేర్చనేమి పలు ♦ కేశములంబెనుపంగనేమి సం
తోషముతోడనీదుకృప ♦ తోఁడులఁదూఁగక భక్తవత్సలా 37

చ॥ మదనునిగన్నతండ్రి! నిను ♦ మానితపూజలొనర్చి మ్రొక్కెదన్
సదమలభక్తినాకొసఁగు ♦ సామివటంచును నమ్మియుంటివన్
బదిలముఁగాఁగఁబ్రోవుము కృ ♦ పాకర! సాధుజనావనా! నినున్
ముదమునభక్తిమైఁగొలతు ♦ మోక్షకరా! నిజభక్తవత్సలా॥ 38

చ॥ ధనమునుగూడఁబెట్టుచును ♦ ధర్మముఁగర్మము [illegible]తెల్పగా
దనుటనుమాని పుణ్యముల ♦ తిరునముగక గర్వవృత్తిచే
[illegible]నుఁగవ[illegible]రాకతమ ♦ కన్నసతీసుతులేరటంచుని
న్ననయముఁగొల్వలేరు పర ♦ మార్థవిహీనులు భక్తవత్సలా 39

చ॥ తులువ,దయావిహీనుఁడ, తి♦దుష్టుఁడు క్రూరుఁడు[?]న్న సేముఁడా
చిలుకలకొల్చి[illegible]పటికిఁ ♦ జీవపదల్పఁగ మాపాఁజేయఁబై
దలినినునెంది[illegible]పాదమున ♦ దండ[illegible]ముఁలను వేఁడఁగా
వలువలొసంగి[illegible]సతికి ♦ బన్నముఁబాపవె భక్తవత్సలా॥ 40

ఉ॥ నల్లని దేవ! నిన్ను శర ♦ ణాగతవత్సలుఁడంచు నెంచునా
వల్లవకామినీజనులు ♦ వారిని గీడల నుబ్బునుండినన్
మొల్లఁగ నేగి వల్వలను ♦ మిక్కిలి గైకొని [illegible]
నల్లన భూజమెక్కి చెలఁ ♦ [illegible] భక్తవత్సలా 41

చ॥ గ్రహాముచే వార్ధిలో మునిఁగి ♦ కేసరి [illegible]
గ్రహాముచేతఁ గట్టువడి ♦ కష్టమునన్ భువిఁ జెందుచున్న గుడున్
దహాతహాలాడు మానసులు ♦ తాఁక మర్దన! సన్నె రుంగకీ
యిహసుఖమున్ భరించెదరు ♦ [illegible]ంకెట సౌఖ్యము భక్తవత్సలా॥ 42

చ॥ శబరిని మెచ్చి యిచ్చితివి ♦ శాశ్వతస్వర్గసుఖప్రమోదమా
యబల [illegible] హల్యపాపము ను ♦ పాద్మభృతలీలఁ బాపితీవు నీ
దుఃబలకటుత్వమెల్ల ఖర ♦ దూషణ రావణ కుంభకర్ణులన్
సబలులె లోనెఱుంగుదురు ♦ సచ్చరితాత్మక! భక్తవత్సలా 43

ఉ॥ చాసరమా విహార! గుణ ♦ సాగర! సాగరవాస! శ్రీధరా!
ప్రాణసఖున్ గుచేలుని న ♦ పారకృపామతిఁ గౌఁగలించి నీ
మానయవిద్యకోవిదుని ♦ భాగ్యనకోవిధిగాఁగఁ జేసి స
న్మానము నప్పి పంపితివి ♦ మానితమూర్తివి! భక్తవత్సలా॥ 44

ఉ॥ చుకటిలరాజు గెల్చుఁగదె ♦ సోగగ మెచ్చఁగ సుందరాంగనన్
జకటదనాలకుప్పవని ♦ సగు త్రిఁజేసెడి గోపభామలన్
లెక్కకుగానిగీవి ఖ ♦ లీలలఁ దెల్పుచుఁ జిన్న నాటనే
పెక్కుగురుపులంగ సి ♦ పెక్కులు సల్పితి భక్తవత్సలా॥ 45

ఉ॥ కొండలమందె నామము ♦ కోఁదనికో భైరైలఁ గోగుచుండెనన్
డెందములో వంచ [illegible] లి ♦ కొందులకో తఱుచ [illegible] నే
వాంఛను గాఁ రాదునిజ ♦ మాతె సువుంగన నీవుదక్కనా
చంనము నాకు దెల్పుము ని ♦ శాచరమర్దన! భక్తవత్సలా॥ 46

చ॥ మురహర! భక్తవం[illegible] హరి ♦ భూత్రవ! దివ్యమహర్షిసన్నుతా!
గిరిశధరాదిదేవజన ♦ గణ్యాంపాలిత కల్పకంబ! నా
తిరమగునా నినుస్వమతిఁ ♦ దప్పక నొవ్వగఁ జేయు దేవ! [illegible]
వరవర! మానివందన! శర ♦ ణాగతవత్సల! భక్తవత్సలా!॥ 47

ఉ॥ దివ్యపదంబుఁ జెందుదుమ • ధీరత చేరిపు రాజ్యమేలుచునా
నవ్యయశోవిశాలురు న • నాతతమున్నది నిన్ను ఆంగు నన్
సవ్యము గానిచాపునర • సాతలిపాత్రిస్థిని బొందుచుందురా
భావ్యముగాక పారిన న్న • పాలురుబద్ధగ భక్తవత్సలా॥ 48
చ॥ తలఁపఁగ జన్మముల్స్వగుపు • ధన్యతఁ గన్గొన వచ్చు మాత్రలం
గలిగిన మోక్ష ద్గతిని • గాంచఁగ వచ్చును బీదసాదల
న్నెలిని దృష్టిఁ జూచిభువి • సాటి కీర్తిని బొంధవచ్చునో
జం జదళాక్ష! య చునిను • జాటిఁ మాతని భక్తవత్సలా॥ 49
ఉ॥ పర్వతరాజజాతవర • వందిత! మాదవపంకశేఖరా!
దుర్వినయాళిఖండన! సు • దోర్బలదేవ! జగత్రయంబులం
గర్వమదాంధులందునమ • గాజనియించితీవిప్పు నన్ను శ్రీ)
సర్వమయుండ వంచుభు • జాటెద నిన్నము భక్తవత్సలా॥ 50
చ॥ చెలిమియొనర్చి పాండవుల • చేఁకను బాపితివ య్యవివునీ
చెలియలనిచ్చి యర్జునిని • శెంకఁగఁ జేసితి సంతసంబున
న్నలసట ఒందనియక న • నాతనదృష్టిఁ జూడుమయ్యాయా
దలకరముంచి మొక్కెదను • దానవనాశన! భక్తవత్సలా॥ 51
ఉ॥ కూళ, నిశాచరాధిపతి • కుండిపీ [illegible] వాని [illegible], పా
తాళ [illegible] సజన్మము • గా [illegible] మేల, లంకవ
బాలనసేయ వాడు, నిను • బాయని [illegible] నొందిదా
[illegible] • నగవాదిత! భక్తవత్సలా॥ 52
ఉ॥ పావననామ! [illegible] సుజన • పాలక! పాపవిదూరదనా! హరీ!
పాపకు డున్నమన్నజన • వాడి [illegible] నల [illegible] యు చేవ్రుడుకా
కావర ముతెలుంగునిలఁ • దాపసవందిత! పిప తేజము
ట్లావహమై వెలుంగుదగ • దాధిపనన్నుత! భక్తవత్సలా॥ 53
చ॥ జలములనున్న బుగ్బుదము • చాడ్పున దేహమశాశ్వతంబుదాఁ
గలగనిపిమ్మటం దెలివిఁ • గాంచియు నిస్పృహాంజెందనట్టిలీ
చలనముఁ గల్గుసంసరణ • సాగరమీఁదుట కానని మ్మునేఁ
గొలచెద మోక్షదాయక! యగోచర! గోచర! భక్తవత్సలా॥ 54

ఉ॥ భూతలమందుఁ గొంటవలెఁ ◆ బోకఁ గల్గియు ఘోరరూపులై
ఖ్యాతివిహీనులై వివిధ ◆ కల్మషులౌ నలక్రూరకర్ములన్
నీతిదలిర్పఁ గూల్చిరమ ◆ నీయుతతో నిజభక్తగణ్యులన్
ఖ్యాతిదలిర్పఁ బ్రోచితివి ◆ ఖండితశాత్రవ! భక్తవత్సలా॥ 55

ఉ॥ పద్మమునూర్మ్యసేమమని ◆ బాంధవుగా వరియించినట్టులో
పద్మదళాక్ష! యోదనుజ ◆ భంజన! కేశవనామ! నామనః
పద్మము నీపదంబులను ◆ బట్టినుగాపున నింక నామనో
పద్మము పీడయుండగదె ◆ సంయమివందిత! భక్తవత్సలా॥ 56

తే॥ విరసముగల్గు వేళ, తను ◆ వెల్లనుగలపమునొందు వేళ, దు
ర్భరమగు దుఃఖవార్ధిఁ బడి ◆ పాయని చింతమునుంగు వేళ, ని
ష్ఫరమ కృపానిధీ, సుజన ◆ పాలక, యంచు నుతింపవేగ ని
బ్భరమతినై దనస్సునిజ ◆ భక్తుఁడు శక్తుఁడు భక్తవత్సలా 57

ఉ॥ చిచ్చునుజూచి కీటకము ◆ చెచ్చెరఁ బచ్చని పండటంచుఁ దా
హెచ్చగు నాశఁ బోయి పడి ◆ నింధనమై పడి చచ్చు మూఢునో
పచ్చనిచేల! సంసరణ ◆ వహ్నిఁ దగుల్వడి దుర్జనుండు ని
స్సచ్చరితాత్మకా! యఘున ◆ సన్మతి చేయఁడు భక్తవత్సలా॥ 58

ఉ॥ ఢీకొని మల్లయుద్ధమున ◆ లీలఁ జేసితి ముష్టికాదులన్
యాకపిలావతారమున ◆ నద్భుతలీలలు సల్పితీవు నో
పాకటనస్తశావిభవ! ◆ రక్షితసజ్జన! ధూర్తశిక్షణా!
లోకమయా! విధాతనుతి ◆ లోల! పరాత్పర భక్తవత్సలా॥ 59

చ॥ అరవములున్న హాయుధము ◆ లద్భుతనాదములుంచు రంగముల్
కరులశ్వముహామత్యనిక ◆ కాల్బలముల్ బలుసమ్ములుః భువిన్
వెఱవిగఁ గల్గినన్ నాదిఁ ◆ వేడుక నిన్ భజియింపకుండినన్
గరివరదా! జయంబు గహిఁ ◆ గాంచఁగఁ జాలఁడు భక్తవత్సలా॥60

ఉ॥ చెండితివీవు మస్తులను ◆ జెన్నగ శైశవమందు వింతగన్
భండనమందుఁ గూల్చితివి ◆ పర్వతదేహుల బౌండ్రకాదులన్
ఖండితసర్వశాత్రవ! సు ◆ కార్ముకఖేలన! శిష్టపాలనా!
దండమొనర్తు నన్ గని ము ◆ దంబున గంగదె భక్తవత్సలా॥ 61

చ॥ పుడమిని లుబ్ధమానవులు ♦ పూనికతో నొనరింతురి దుష్కృతుల్
జడమతులౌ నరాధముల ♦ నన్నుతిఁజేసిననేమికీర్తియౌ
కడలినివాస! యోగిబుధ ♦ కల్పక! యద్రిధరా! ధరావరా!
చెడెపరమోహవార్ధిఁబడి ♦ చింతలపాలయి భక్తవత్సలా॥ 62

చ॥ నినుఁగనివందనల్సలుప ♦ నిన్ను వినంగ, స్తుతింపఁగా, నిలన్
వినయచరిత్ర! హస్తములు ♦ వీనులు, వాక్కును, ధన్యమయ్యెనన్
దనియఁగఁజేయుమయ్యతమ ♦ తారకనామము యోగమున్నదిన్
జొనిపినదాదయాళ గనుము ♦ జోతలొనర్చెద భక్తవత్సలా॥ 63

చ॥ నినుమదిలోఁగనంగొనఁగ ♦ నిస్తులసౌఖ్యములబ్బునయ్యదా
నినుఁగొలువంగ వేగనవ ♦ నింబరమార్గముఁగాంచవచ్చునో
వినయవిధేయ! భక్తనుత! ♦ భీకరరూప విశాలనేత్ర! యో
దనుజవిపక్ష! పక్షిరథ ♦ ధన్యతురంగ! సుభక్తవత్సలా॥ 64

చ॥ ఖలులకిమార్గవృత్తిని బ్రి ♦ గల్భములంగదువల్లుచున్ననున్
దలఁచఁగఁజాలరట్టిసుకృ ♦ తార్థవిహీనులనేకభంగులీ
యిలఁజరియించిపిమ్మటన ♦ హీనతచే యమపట్టణంబున
న్నలఁగుచునుందురియ్యది వి ♦ నీతుల నైజము భక్తవత్సలా॥ 65

ఉ॥ దుష్టజనఘ్న! నిన్నుగొల ♦ తున్నదినొండొకదేవుఁగొల్వఁగా
నిష్టములేదు యోగిముల ♦ నీరజలోచన! నిన్దలంపఁగాఁ
గష్టములెన్నియుందొలఁగుఁ ♦ గాదెదదుండ[illegible]జాలకన్
దృష్టిమొకింతలేని కడు ♦ దీనుఁడనంబడు భక్తవత్సలా॥ 66

ఉ॥ శరణనఁగావలేదెముసు ♦ శౌర్యగభీర! కరిన్ముదంబున
స్వాంతములోసగలేదె యల ♦ వాసరనాధునపుర్ దశార్థి!న
న్నరతువెనిదుఃభక్తిరతి ♦ మానితినే కృపఁజూపరాదెయా
గనుడతురంగ! రంగ! హరి! ♦ కంజవిలోచన! భక్తవత్సలా॥ 67

చ॥ వెలఁగలరత్నహారములు ♦ వేనవిగందు ధరించుభూషలున్
గిలిమిడు దృయుమ్వవిధ ♦ కాంచనముల్ తులనొక్కపక్కను
జ్వాలముగుభక్తియొక్కటియుఁ ♦ జయ్యన రెండవపక్క వేసియున్
వలనుగఁజూచినన్ మిగుల ♦ భారముభక్తియె భక్తవత్సలా॥ 68

ఉ॥ ఎవ్వని తీర్థమంటినను ◆ నిందులె మానసమంటి యుండునో
యెవ్వని రూపమున్ గనిన ◆ నెంతయు సంతసమందుచుందురో
యెవ్వని కీర్తనల్ సలుప ◆ నెట్టి వినీతులనైన బ్రోచునో
యవ్వనజాతనేత్రుఁడవ ◆ న తుఁడ వారయ భక్తవత్సలా! 69

చ॥ ఘనగుణశాలి! నిన్నడి యు ◆ కల్మషుఁడౌ ధ్రువుఁడే మొసంగెనా
వనచరనాథుఁడర్జుఁడ ◆ పారముగా ధనమే మొసంగెన
ద్రుపనృపుఁడేమి కానుకనొ ◆ సంగేఁగృపామతి వారిఁ బ్రోచవే,
నినునని శంబుఁ గొల్చెదను ◆ నేర్పునఁ గావవె భక్తవత్సలా! 70

ఉ॥ కొండలసూదునీవయిన ◆ గోవఁపుదృష్టిని రాళ్ళవర్షముల్
మెండుగఁగల్గఁజేయుటతి ◆ మీఱితినశక్తియుతుండవై గిరిన్
జెందుగఁ బైకనెత్తిరహిఁ ◆ జేరఁగఁజేసితివి గోపగోపుల
నిందుమనమ్మున న్మిగుల ◆ నేర్పునఁ గావవె భక్తవత్సలా! 71

మ॥ అటుకులమ్మెక్కియుట మిగుల ◆ నాతతిఁ జెందిన చేలుఁగావవే
తటుకున యాకకిందృమును ◆ దగ్రతగాను తిసల్పఁబ్రోచవే
వటువగురూపుఁదాల్చిబలి ◆ వద్దను నేగి సురేంద్రుఁగావవే
విటలకయుండనైగొలతు ◆ నే, ననుగావవె భక్తవత్సలా! 72

చ॥ కరివరు నాప్తులన్ భువిని ◆ గావఁగ నేగితొ కూరకృత్యులన్
మురము నఁగూల్ప నేగితివొ ◆ తోయజనేత్రిలఁ గబ్బి గుబ్బలన్
మరగితివో ననున్ దయను ◆ మక్కువఁబ్రోవఁగ రావదేమొకో
వరద గుణాతివైభవ! వి ◆ పక్ష విపక్షక! భక్తవత్సలా! 73

చ॥ యదుకులనాథ! మొవ్వరిగ ◆ నాత్మదలంచితి వీవు నన్ను నీ
పదములఁ బాయఁజాలనని ◆ పంతము పట్టిన యట్టి భక్తుఁడన్
సదమలముక్తిఁగోరెదను నన్నుతిఁజేయుము నిన్నెగొల్చెదన్
పదమున నొసంగుమయ్య నను ◆ ముద్దిగైదనెమ్మదిభక్తవత్సలా 74

ఉ॥ ఏనుఁగు నీదలంచఁగ న ◆ దేటికిఁ గాచితి నీకు స్నేహమా?
శ్రీనుతకీర్తిశాలిని గు ◆ చేలుని బ్రోచితి నీకుఁజుట్టమా?
చానయహల్యశాపము ను ◆ జక్కఁగఁదీర్చితి నీకు బంధువా?
నేను పయుండనే? కొలవ ◆ నే? ననుఁబ్రోవవె భక్తవత్సలా! 75

ఉ॥ అంగవిహీనుఁడైనఁ జెవు ♦ డంగబలాన్వితుఁడైన, భీతుఁడై
సంగర రంగమందు నిల ♦ చంచలితాత్ముఁడైనఁగాని పా
కాంగనలన్ సదా గవయు ♦ నట్టిఁడుఁగాని నిన్నుఁ దలంప రా
జ్యాంగములన్నియున్ గలిఁగి ♦ సౌఖ్యమునొందును భక్తవత్సలా॥ 76

చ॥ క్రిముఖ నకార్తవీర్యుని శిరంబును ద్రుంచవె యాగ్రహంబునన్
సుమశరతాప! పాంతవుల ♦ నూడుసుయోధను పుత్రమిత్రులన్
సమయఁగఁజేయవే తనువు ♦ చక్రధరా! పలుమాటలేల, పా
పముల నడంచి నన్నుఁబరి ♦ పాలనసేయుము భక్తవత్సలా॥ 77

ఉ॥ నిస్తుల సౌఖ్యదాయక!ము ♦ నీశ్వరవందిత పాదపంకజా!
కౌస్తుభవక్ష! రక్షితబ ♦ కాసుర మర్దన! పాపశిక్ష! నీ
నేత్రము శక్తికిన్ దయన ♦ నిన్ సహాకారుఁడవై శివల్లునన్
బ్రిస్తుతమేలుమయ్య నినుఁ ♦ జ్జ్వరుగొల్చెద భక్తవత్సలా॥ 78

చ॥ విపినముఁజేరినంతటను ♦ పీడనొకప్పుఁడు నష్టకార్యముల్
తపముకరింపఁబాటుపడ ♦ దప్పక పద్మజవార్తలెన్నఁగాఁ
గృపగలదే నిరంతరముఁ ♦ గూరిమిలఁగొల్వగ గోపసింహానీ
దుపదములే మదిన్ గొలతు ♦ దుర్జనమర్దన! భక్తవత్సలా! 79

చ॥ చెలఁగుచు భక్తియుక్తుఁడయి ♦ చేరియు సన్నుతిసల్పవా నిసాం
పబరగ మోక్షదాయక! కృ ♦ పందరిజేస్తువు దుర్గుణాన్వితుల్
పాపయులకన్ నిన్నుఁ మదిని ♦ బోధ్రిస్తలవైర నిరీక్షణంబులన్
తొలఁగినవారిఁగూర్చెదవ ♦ మేయగుణాకర! భక్తవత్సలా 80

చ॥ నిలయము వార్ధితుల్యము వి ♦ సీతులు దాని నెరుంగఁజాలరా
ఖులులకు మూర్ఖచిత్తులకుఁ ♦ గష్టతరంబగు మృత్యుదేవితా
వలచిన యప్పుడానగు ♦ భాస్కరవందిత! కష్టనష్టముల్
తొలిఁగఁగరాదు ద్రోల్దొలుత ♦ దీనజనావన! భక్తవత్సలా॥ 81

ఉ॥ ఈశుఁడవీవె సర్వజగ ♦ దీశుఁడవరయ నీవెవాదు ద్వా
త్రోశముసమఁజొచ్చికల ♦ క్రోశైలపచ్చియుఁబోవ్రుమయ్యవా
యాశలఁదెంపఁబోకఁ జర ♦ మూర్ధమొసంగుము భానుకోటిసం
కాశ! రమేశ! దుష్టజన ♦ నాశ! మహోజ్జ్వల భక్తవత్సలా॥ 82

ఉ॥ కేయుపథంబులందలఁచి ♦ వేదకళిక్ భజియించ్రకత్తుఁడో
మూలసఖీ! సమస్తజల ♦ మంతయునందఱముంచెఁ గ్రీస్తు
మిూరయువనిన్ స్తుతించుటలు ♦ మేశనుతా! యవిసీకజేంద్రుఁడన్
బాయనిపీడ్యణంబులను ♦ బాగుఁగఁజూడుము భక్తవత్సలా॥ 83

ఉ॥ ధీవర! కావరాఁగద ♦ ధీరవరేణ్యా! సుధీజనేశ! రా
జీవర! నీదుభక్తుఁడను ♦ ధర్మగుణాకర! సుశ్రీతావనా!
భావజరూప! నీ బాగడ ♦ బ్రహ్మపురాణులకైన శక్యమే
బ్రోవుము మొక్కుఁగైకొనుము ♦ పోషణఁ జేయుము భక్తవత్సలా॥

చ॥ సకలము నీదుమాయయె య ♦ సాధ్యము లేదిలనీకు నెందులన్
నికటమహోన్నద్రివైభవ! సి ♦ నీతవిపక్ష! శాతుసాంతకా!
మకుటకిరీటసంకలిత ♦ మహాన్విత తేజ! యాశ్రితసరోజ! దు
ర్జకరణాంతకా! విబుధ ♦ మండలవందిత! భక్తవత్సలా॥ 85

చ॥ కపటనివార్ధిలోఁబడెను ♦ కష్టునికైవడి దుశ్చరిత్రుఁడై
ధనమును దారఁ బుత్రులను ♦ దగ్గిరశోకమ్ముఁ జెంది తానునిన్
గనుటయెఱుంగలేఁడటులఁ ♦ గాఁపుసవానిలాశిసుష్కాపలుల్
చుడదె; దరిద్రిమబ్బదె, ని♦జాంగమువ్రయ్యదె, భక్తవత్సలా॥ 86

చం॥ రజకునిఁగూల్చుటల్ దనుజ♦ లంబటిమూర్చుట కంసుద్రుంచుటల్
విజయాకరా! దయానిధి! శు ♦ భేకరనాశన! నీదులీలలా
విజయుఁడు నీవుఁగూడియున ♦ భేద్యముసాలనిందుఁ దోఁటవే
గజబిజిలేకయుఁ దమాన ♦ కార్యము సేయరె భక్తవత్సలా॥ 87

ఉ॥ టంకములీయవేఁడెదవు ♦ డందనుధర్మములాచరింపఁగా
సంకటబాధఁ బాపుము ల ♦ సాధులఁ బ్రోవుము నిన్నుఁ గొల్వఁగా
బొంకపడంచి నైవుమల ♦ బుద్ధివిహీనుల శిక్షరక్షణా!
పంకజలోచనా! సకల ♦ పండితపోషణా! భక్తవత్సలా॥ 88

ఉ॥ చిత్రవిచిత్రలీలల సి ♦ శేఖరణంబు సఁ గొంసుఁద్యంచనే
పుత్రునిఁ గొల్చియొజ్జరుఁ ♦ పూర్ణముగా [illegible]
శత్రుసమూహముసదుపమి ♦ నారసలోచన యుక్కిణీమణీన్
జత్రముగాఁ గఁ జేకొనవె ♦ జిత్తము నొల్వఁగ భక్తవత్సలా॥ 89

చ॥ నినుఁ గనమందు నెంచిభువి ♦ నెంతయు మ్రొక్కినవాఁడు ధన్యుఁడా
ఘనమతిఁ జెందు స్వర్గమును ♦ గౌతుక మొప్పఁగ నీదు నామముల్
వినినఁ జరిం[illegible]గన్ మదిని ♦ వేడుక లబ్బును గాన నిన్ను నే
ఘనమతినై సదా గొలుతుఁ ♦ గౌతుకలీలల భక్తవత్సలా॥ 90

ఉ॥ కొందఱు నీకుఁ డం[illegible]టి ♦ కొందఱు సృష్టిలయాదికారణుం
డందురుగాని కేశవ! ప ♦ రాత్పర! యన్నియు నీకె చెల్లు నీ
డెందములోన నెంచవకె ♦ డిందిదయన్ గని బ్రోవుమయ్య యో
మందరశైలధార! పర ♦ మాత్మ! రమాప్రియ! భక్తవత్సలా॥ 91

ఉ॥ నీనగవుల్ విలాసములు ♦ నీసుధఁ జిల్కెడు ముద్దుమాటలున్
మానితమైన నృత్యములు ♦ మాకుఁ గనంబడఁ జేయుమయ్య యో
గానమహాకళానిధి! బ ♦ కాసురమర్దన! వంశవర్ధనా!
నేనొనరింతు మ్రొక్కులన ♦ నేకశతంబులు భక్తవత్సలా॥ 92

చ॥ కసయగుపచ్చికాయ తగు ♦ కాలమునన్ ఫలియించు రీతినో
కుసుమశరాదివంద్య! నిను ♦ గోరిన కోరికలన్ని కాయలన్
గసఁదొలఁగంగఁ జేయఁదగు ♦ కాలమిదే యటుఁగాన వానిలోఁ
బసఁ గలుఁగంగఁ జేయుమతి ♦ వంత మెలర్పఁగ భక్తవత్సలా॥ 93

చ॥ ధనికులు దబ్బరల్ వలుక ♦ తథ్యములంచు మదిందలంతురే
పనికయినన్ గడంగుదురు ♦ పాపులు, కాపురుషుల్ మదాంధులై
ధనము గడించు వానిదరి ♦ దాత్మలరీతిని జేరి కొండెముల్
కనికరమొప్పఁ బల్కుదురు ♦ గౌరవహీనులు భక్తవత్సలా॥ 94

ఉ॥ తుంబురనారదప్రముఖ ♦ మర్దశనాశన! పాపశోషణా!
యంబుజనాభ! కేశవ! య ♦ నంత! పరాత్పర! శౌరి! త్రైవిధా
నంబుల సే నినుం గొలుతు ♦ నైల్యశరీర! బిరాన రారహృ
ద్యంబగు పద్యజాలముల ♦ నర్పణఁ జేసితి భక్తవత్సలా॥ 95

ఉ॥ వందఁగలుంగ వాకొములు ♦ వైళముగాఁ బదవందలక్షలుల్
జెందఁగఁ గోరుచుందు రది ♦ జెందిన లక్షను బొందకంతయున్
జెందము నందుఁ గోరుదురు ♦ శీవిగలిర్పఁగ లక్షుగల్గనా
నందముఁ జెందరాకలహ ♦ నంతముఁ గాదు భక్తవత్సలా! 96

చ॥ మఱువఁగ వచ్చునే దన్నుఁ గని ♦ మత్సరమొందిన వానిపాపులన్
మఱువఁగవచ్చునే గ్రాహులను ♦ మానవిహీనుల మూర్ఖచిత్తులన్
మఱువఁగవచ్చునే గంబర ♦ మార్గవిహీనులనైనఁ గానిదా
మఱువఁగ రాని భక్తులన ♦ మానుషభీతుల భక్తవత్సలా॥ 97
చ॥ విరులసుధారసంబులను ♦ వేడుక భృంగములు గ్రోలుమాడ్కినో
మరకతవజ్రసంయుత న ♦ మానసుతేజకిరీటధారణా!
శరణమటంచు సన్నిధిని ♦ స్వాంతము శాంతముగాఁగఁ జేరినే
మఱువక భక్తినాబరఁగు ♦ మాధురిఁ గ్రోలెద భక్తవత్సలా॥ 98
చ॥ ఒకపరియీజగంబులను ♦ నొప్పుగఁ గుక్షినిమిడ్చికొంచు వే
ఱొకపరి బైకిఁ బావిడచి ♦ యెయ్యొక లీలలు సల్పువాడవో
సకలమదాంధదానవసు ♦ శాత్రవ! నిర్జరనాథ! మాధవా!
సకలచరాచరాధిపతి ♦ శాశ్వతరూపక! భక్తవత్సలా! 99
చ॥ జలజదళాక్ష! నీవు మని ♦ శాచరవైరి! హలాయుధుండు! స
త్త్వలఘులు గోపబాలకులు ♦ దాత్తముదంబునఁ జల్దికావడుల్
వలసినయట్టిభక్ష్యముల ♦ వారణలీలలఁ గొంచు నేగియున్
జెలఁగిరి కాననంబులవి ♦ శేషసుఖంబుల భక్తవత్సలా! 100
ఉ॥ కంసవిమర్దనా! దనుజ ♦ ఖండన! భక్తజనాళిపాపవి
ధ్వంసకరా, ఘోరాసురవి ♦ పక్ష! వియచ్చరకోటినాథ! వి
ద్వాంసులపాలికల్పక! వ్రి ♦ తాపకృపానిధి! దుశ్చరిత్రులై
హింసనొనర్చు సజ్జనుల ♦ నేలెదవీవిల భక్తవత్సలా॥ 101
చ॥ జనకుఁడు వేదవేత్త, గుణ ♦ వాంఛుఁడు, వ్యాకరణాదిశాస్త్రముల్
గనినమహాత్ముఁడా, ర్యజన ♦ గణ్యుఁడు, పుణ్యుఁడు, ప్రేమతో డనా
యనఁగని స్వర్గవీథిని ని ♦ శాంతసుఖాంబుధిమగ్నుఁ జేయు మో
సనకసనందనాదిముని ♦ సత్తమవందిత భక్తవత్సలా॥ 102
చ॥ జనకుఁడు పిన్ననాటనె ని ♦ జంబది స్వర్గపురంబుఁ జేరెనా
యనుజులు పిన్నతాతయిని ♦ నాదరలీలలఁ బెంచినట్టి మ
జ్జననిని బ్రోవుమయ్య గిరి ♦ జాతవరాదిసురాళివంద్య! నన్
మెనుపుము భక్తిసాంద్రునిగఁ ♦ బేర్మి యొనర్చు భక్తవత్సలా॥ 103

ఉ॥ హోయిని నన్ను గాన్పవన • గోత్రిపతీశుల జేశు జేవ నా
నాయణ మూర్తి వండిగదు • రంధం! మానుడ నేను, సూర్యనా
రాయణమూర్తి నామక • రాంబుజముల్ దలమంచి మ్రొక్కెదన్
తోయజమిత్ర తేజ! భయతోనము బ్రోవుము! భక్తవత్సలా॥ 104

ఉ॥ బంధుగమేగినేమి బుల • లావుపఠించఁగ లేను శాస్త్రసం
శిక్ష యొకింత లేను. కృషిఁ • జేయఁగ లేదితరాంశమేదియున్
బక్షికులావతంస పరి • పాలక! నీదగు భక్తియుక్తిచే
దీక్షను బూంచి చెప్పితిని • దీనిఁ గైకొను! భక్తవత్సలా॥ 105

చ॥ తెలుపయొకింతఁ గల్గనది • తెల్లము జేయఁగ నెంచి సత్యపీం
ఠము లదరిఁ జేరి నేర్చితిని • దోరఁపుఁ గబ్బము దీనఁ దప్పులన్
దెలియఁగఁ జేసి దిద్దుఁడని • ధీవరులన్ బ్రతిమాలినాఁడ నో
సలలిత దృష్టిశీల! నర • సారధి! బ్రోవుము భక్తవత్సలా॥ 106

ఉ॥ హాయనశకాన నిర్వదికి • నొక్కటి తక్కువ యైనమూరులన్
కాంచఁగ నిర్వదియు • దానికి బిమ్మట నాల్గువైచి తా
భానునవూనఁ గూడనగు • వత్సరమందున దీని నెంతయున్
బూనికతోడ నిన్ దలఁచి • పూర్తియొనర్చితి భక్తవత్సలా॥ 107

ఉ॥ మంగళమార్గ్య ధీనుత! శ • మాదిగుణాకర! పాపశోషణా!
మంగళ మానస ధీజన స • మాజ విశిష్ట పరాత్పరేశ్వరా!
మంగళ సుజ్ఞానాకర! • మాన్యగుణా! చిరకీర్తిమంత! మా
మంగళ దేవ! పాపహర! • మౌక్తిక ధారణ! భక్తవత్సలా॥ 108

సంపూర్ణము



మహాకాళీ ప్రెస్, విజయనగరం.

13668